# ఇసారియా ఫ్యూమోజోరోజియా

ఉద్యాన శాఖ, ఆంధ్రప్రదేశ్

## శిలీంధ్ర ద్రావణాన్ని తయారు చేసుకొనే విధానం

500 మీ.లీ.ల ఇసారియా ఫ్యూమోజోరోజియా శిలీంధ్రం యొక్క తల్లి ద్రావణానికి 2 కె.జి.ల బెల్లం మరియు 2 కె.జి.ల గంజి ద్రావణాన్ని కలిపి 100 లీటర్లు నీళ్ళున్న డ్రమ్ములో పోసుకోవాలి. పై మూడు పదార్థాలు కలిపిన ద్రావణాన్ని బాగా కలపాలి. ప్రతిరోజు 3 లేక 4 సార్లు కలియతిప్పాలి. ఈ విధంగా చేయటం వలన శిలీంధ్రం త్వరగా వృద్ధి చెందుతుంది. నాలుగు రోజుల తరవాత ఇంకొక 2 కె.జి.ల గంజి ద్రావణం తయారు చేసుకొని కలుపుకోవాలి. వారం తరవాత ఈ ద్రావణం శాంపిల్‌లో వుండే స్పోర్ సంఖ్య (spore count) చూసుకోవాలి.

స్పోర్ సంఖ్య (spore count) బాగా వృద్ధి చెందింది అని భావిస్తే, 3 నుండి 5 మి.లీ.ల ఈ ద్రావణాన్ని ఒక లీటరు నీటిలో కలుపుకొని దానికి 5 నుంచి 10 గ్రా॥లు ఏదైనా డిటర్జెంట్ పౌడర్ కలుపుకొని హైస్పీడ్ స్ప్రేయర్ ద్వారా మొక్కంతా తడిచేలా పిచికారి చేయాలి. ఈ విధంగా 90 లీటర్ల ద్రావణం వాడుకొని, మిగిలిన 10 లీటర్ల ద్రావణాన్ని తల్లి ద్రావణంలా వాడుతూ మరలా శిలీంధ్రాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగించాలి.

### రెండవసారి తయారు చేసుకోవడం

10 లీటర్ల ద్రావణానికి 90 లీటర్ల నీళ్ళు కలిపి దానికి పైన చేసినట్లుగా 2 కె.జి.ల బెల్లం, 2 కె.జి.ల గంజి ద్రావణం కలపాలి. మరలా వారానికి ఈ ద్రావణం పిచికారి చేసుకోవడానికి వీలుగా తయారవుతుంది. ఇలా 8-10 సార్లు రైతులు శిలీంధ్ర ద్రావణాన్ని తయారు చేసుకొని ఉపయోగించుకోవచ్చు.

### గంజి ద్రావణం తయారు చేసుకునే విధానం

2 కె.జి.ల గంజి పొడిని తగినన్ని నీటిలో పోసి ఉడక బెట్టి పలుకలు లేకుండా వడకట్టి చల్లారనివ్వాలి. చల్లారిన తరువాత, పైన చెప్పిన 100 లీటర్ల నీళ్ళున్న డ్రమ్ములో పోసుకోవాలి.

మరిన్ని వివరాల కోసం దగ్గరలో వున్న ఉద్యానశాఖ అధికారిని సంప్రదించండి.

భా.వ్య.ప.మ.-భారతీయ ఆయిల్‌పామ్ పరిశోధనా సంస్థ
ICAR - INDIAN INSTITUTE OF OIL PALM RESEARCH
పెదవేగి-534 450, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్
Pedavegi - 534 450, West Godavari District, Andhra Pradesh
Phone : 08812 259524, 259532, E-mail : director.iiopr@icar.gov.in; Web site : http://dopr.gov.in